# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

### సగం భూమి సాగు చేసే వాళ్లం



రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్‌తో రైతులు తమ భూమిని పూర్తి స్థాయిలో సాగు చేస్తూ మంచి పంటలు పండిస్తున్నరు. గతంలో అర కొర కరెంటుతో సగం భూమి బీడు ఉంచి సగం భూమి మాత్రమే సాగు చేసే వాళ్లం. 24 గంటల కరెంటుతో నేడు ఆ గోస పోయింది. రైతులకిచ్చే కరెంటునే కుదించే కాంగ్రెస్ కోట్ల రూపాయలు పోసి లిఫ్టలను పూర్తిస్థాయిలో నడిపిస్తుందా..? అది ఏకంగా సాగునీటికే గండంగా మారవచ్చు. రైతుల సంక్షేమం కోసం ఆలోచించి పని చేస్తున్న సీఎం కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేద్దాం.

**- పెద్ద రాములు, మల్లేపల్లి గ్రామం, దోమ మండలం, ఉత్తమ రైతు అవార్డు గ్రహీత**



### పంటలు ఎండిపోయేవి..



మూడు గంటల కరెంటుతో పంటలు ఎండిపోతాయి.. కాంగ్రెసోళ్లు గతంలో షిఫ్టుల వారీగా కరెంటు ఇస్తుంటే కరెంటు కోసం రాత్రుల్లో పొలాలు, బోరు బావుల వద్ద కరెంటు కోసం ఎదురు చూస్తూ కరెంటు ఎప్పుడు వస్తే అప్పుడు మోటర్ ఆన్‌చేసి పంటలకు నీళ్లు పారించేది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ నిరంతరాయంగా 24 గంటల కరెంటు అందిస్తున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఇప్పుడు రైతులకు ఉచిత విద్యుత్ కోసం దాదాపు 10వేల కోట్లు విద్యుత్ సంస్థలకు సబ్సిడీ సర్కార్ ఇస్తున్నది. కాంగ్రెస్‌కు ఇంత సొమ్ము ఇచ్చేంత గుండె ధైర్యం ఉంటుందా?.

**-సమ్మయ్య, దామస్తాపూర్, మర్పల్లి మండలం.**

# ధరణితో భూమికి భద్రత

# కాంగ్రెస్‌తో కరెంట్ కష్టాలే..

### ధరణిని తీసేస్తే దళారులు పుట్టుకొస్తారు..



ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం ధరణి పోర్టల్ తీసుకువచ్చి భూములకు భద్రత కల్పిస్తున్నారు. కాంగ్రెస్ వస్తే ధరణి తీసేస్తామంటుంది. ధరణి తీసేస్తే భూమికి రక్షణ పోతుంది. తిరిగి పట్వారీల అజమాయిషీ వస్తే భూముల మీద ఇప్పుడున్న ధీమా పోతుంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పటేల్, పట్వారీ వ్యవస్థలో దొంగ రిజిస్ట్రేషన్లు చేసింధ్రు. రెవెన్యూ రికార్డులు గోల్‌మాల్ చేసి రికార్డులు మాయం చేసి సామాన్య రైతులను మోసం చేశారు. ప్రస్తుతం ధరణి ద్వారా ఆన్‌లైన్ పట్టా పాసు పుస్తకం ఇచ్చి అర చేతిలో భూమి వివరాలు ఎప్పటి కప్పుడు తెలుసుకుంటున్నాం.

**- రాంరెడ్డి, వెన్నాచేడ్, రైతు**

## 3గంటల కరెంట్‌తో పంటలు ఎండుతాయంటున్న రైతులు

## ధరణి కొనసాగాల్సిందే అంటున్న అన్నదాతలు..

### ధరణి తీసివేస్తే పైరవీకారులకు ఆస్కారం..



ధరణి పోర్టల్‌ను తీసివేస్తే భూముల రిజిస్ట్రేషన్ కోసం పైరవీకారుల చుట్టూ చక్కర్లు కొట్టాల్సివస్తుంది. పటేల్, పట్వారీలకు లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి వస్తుంది. ధరణి తీసివేసి బంగాళాఖాతంలో పడేయాలి అంటున్న కాంగ్రెస్ పెద్దల ఆ మాటల వెనుక మతలాబు ఏందో ప్రజలకు వివరించాలి. కాంగ్రెసోళ్లకు రైతులంటే ఎందుకంత పగనో అర్థం కావడం లేదు. సీఎం కేసీఆర్ రైతులు పడ్డ ఇబ్బందులను గమనించి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్ తీసుకురావడంతో పనులన్నీ సజావుగానే జరుగుతున్నాయి.

**- మహ్మద్ అప్సర్, ఆమనగల్లు**

**ధరణితో అన్ని విధాలుగా రైతులకు మేలు** జరుగుతుండగా, సకాలంలో రైతుబంధు ద్వారా పెట్టుబడి సాయం అందేలా దోహదపడుతున్నది. అంతేకాకుండా పండిన పంటను రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించవచ్చు. సర్కార్ ఎంత పంట దిగుబడి వస్తుందో అంచనా వేయొచ్చు. భూ వివరాల ఆధారంగా పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచనున్నది. ప్రతిరైతు భూమికి భద్రత కల్పించడంతో పాటు కొనుగోలు, అమ్మకాల సమయంలో త్వరితగతిన రిజిస్ట్రేషన్ చేయడం, మ్యుటేషన్ చేసి పట్టాదారు పాసుపుస్తకాలు అందించవచ్చు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ధరణిని తీసేస్తే.. భూమికి రక్షణ పోతుంది. తిరిగి పట్వారీల అజమాయిషీ వస్తుంది. రైతుల భూములు యజమాని ప్రమేయం లేకుండా మరొకరి పేరుమీద మార్పిడి అయ్యే అవకాశాలుంటాయి. అక్రమాలు పెరిగిపోతాయి. రెవెన్యూ రికార్డులు మాయం చేసే ఆస్కారమున్నది. ప్రభుత్వం ఇప్పడిస్తున్న 24 గంటల కరెంట్‌తో పంటలు ఎండిపోకుండా నీరు పారించి సకాలంలో పంటలు చేతికొస్తున్నాయి. రాత్రి వేళల్లో పొలాల వద్ద జాగారం చేయాల్సిన పరిస్థితులుండవు. కాంగ్రెస్ వస్తే కరెంట్‌కోతలు తప్పవని జిల్లా రైతాంగం పేర్కొంటున్నది.

### ధరణి తొలగిస్తే రైతులకు మళ్లీ కష్టాలే..



సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారింది. ధరణి లేకముందు రైతులు రెవెన్యూ కార్యాలయాల్లో తమ పనుల కోసం నానా ఇబ్బందులు పడేవారు. ధరణి పోర్టల్ తొలగిస్తామని కాంగ్రెస్ ప్రకటించడం సరికాదు. ధరణి వచ్చిన తరువాతే భూముల అవకతవకలు, అక్రమాలు తొలగిపోయాయి. ధరణి తొలగిస్తే రైతుల భూసమస్యల కష్టాలు మళ్లీ మొదటికొస్తాయి.

**- గోవర్ధన్‌రెడ్డి, నందివనపర్తి (యాచారం)**

### కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమవుతాం..



కాంగ్రెస్‌కు ఓటేస్తే కర్ణాటక తరహాలో విద్యుత్ సమస్యలతో రైతులు ఆగమవుతారు. వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ ఎలా సరిపోతుందో కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియాలి. రైతులు, ప్రజల పట్ల చిత్తశుద్ధి లేని కాంగ్రెస్‌కు ఓటేస్తే మన బతుకులు అంధకారం కావడం ఖాయం. తెలంగాణ వచ్చకే రైతులు బతుకులు మారాయి. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి సర్కార్ ఎంతో కృషి చేసింది. ప్రతి ఒక్కరూ కారుగుర్తుకు ఓటేయాలి.

**- భాస్కర్, రాయికల్ (షాద్‌నగర్‌రూరల్)**

### ధరణితోనే భద్రత..



సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణితోనే మా భూములకు భద్రత వచ్చింది. ధరణి వచ్చాక నా పర్మిషన్ లేకుండా ఎవరూ నా భూమిని తీసే అవకాశం ఉండదు. కానీ, ఇప్పుడు కాంగ్రెస్ పార్టోళ్లు ధరణిని తీసేస్తం అని చెప్తుంధ్రు. ధరణి పోతే భూములు మళ్ల సమస్యలల్ల పడుతయి. రెవెన్యు అధికారుల సుట్టూ తిరుగుడయితది. రైతుల భూములు వివాదాలల్ల పడతయి. ధరణితోనే రైతులకు మేలు. కాంగ్రెస్ వస్తే రైతులకు కష్టాలు తప్పవు.

**- వేముల చంద్రశేఖర్,**
**గౌరెల్లి (అబ్దుల్లాపూర్‌మెట్)**

### 3గంటల కరెంటు సరిపోదు..




వ్యవసాయానికి మూడు గంటల కరెంటు ఇస్తానంటే ఊరుకునేదిలేదు. రైతులను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. రైతుల మేలుకోరి కేసీఆర్ 24గంటల కరెంట్ ఇస్తుండు. కేసీఆర్‌ను కాదని కాంగ్రెస్ నాయకులను నమ్మేదిలేదు. మేమంతా కేసీఆర్ వెంటే ఉంటాం. రైతుల మేలుకోరే ముఖ్యమంత్రి కేసీఆరే మళ్లీ రావాలి. కరెంటు కష్టాలు తీరాలంటే రైతులంతా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలి.

**- దోస సాలయ్య, మేడిపల్లి (యాచారం)**

### కాంగ్రెసొస్తే.. కరెంటు కోతలే..



మళ్ల కాంగ్రెస్ సర్కారు వస్తే కరెంటు కోతలు వొచ్చుడు ఖాయం. గతంలో కరెంటు ఎప్పుడొస్తదో, ఎప్పుడు పోతదో తెలియని పరిస్థితి ఉండె. కరెంటు మీదనే ఆధారపడి బతికినోళ్ల బతుకులు మరీ దుర్భరంగా సాగాయి. అట్లాంటి కష్టాల నుంచి నిత్యం వెలుగులు నింపిన ఘనత కేసీఆర్‌దే. సామాన్యులకే కాదు రైతులకు కూడా 24 గంటల కరెంటు అందించారు. రైతు కష్టాలు తీర్చి అందరి మనసుల్లో నిలిచిపోయారు. రైతులకు మూడు గంటలు కరెంటు చాలు అంటూ కాంగ్రెసోళ్లు అప్పుడే రైతులకు సురుకులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. **- అనంతుల వెంకటేశ్వర్‌రెడ్డి, ఇందు అరణ్య (పెద్దఅంబర్‌పేట)**



### కాంగ్రెస్ కండ్లు మండుతున్నయ్



తెలంగాణలో రైతులకు ఉచితంగా 24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్‌ను చూసి కాంగ్రెస్ కండ్లు మండుతున్నయ్. కాంగ్రెస్ నేతలు 3 గంటలు సరిపోతుందని వ్యాఖ్యలు చేస్తున్నారు. వారికి అసలు రైతులు బాగుపడాలని ఉందా. సీఎం కేసీఆర్ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తుండు. ఇప్పుడు వ్యవసాయం సజావుగా సాగుతున్నది.

**- నవాజ్‌రెడ్డి, రైతు,**
**దేవునిఎర్రవల్లి గ్రామం (చేవెళ్ల రూరల్)**